మాకన్నపురంలో వైసీపీ ప్రచారం

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం మాకన్నపురం గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి పిరియా విజయ ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, ఎఎంసీ చైర్మన్ బదకల మోహనరావు, శిలగాన భాస్కరరావు తదితరులతో కలిసి ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. పలువురు మహిళలు పార్టీ అభ్యర్థి విజయకు తిలకం దిద్ది ఆశీర్వదించారు. అనంతరం గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో నేతలు మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజాసంక్షేమానికి, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

మెడికల్ హబ్‌గా పలాస

రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో ఇటీవల కాలంలో పలు ఆసుపత్రులు ప్రారంభం అవుతున్నాయని, ఒక్క మాటలో చెప్పాలంటే పలాస మెడికల్ హబ్ గా మారుతుందని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అభిప్రాయ పడ్డారు. కాశీబుగ్గలో జనరల్ మెడిషన్ ఎం.డి చేసిన డాక్టర్ రోహిత్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రాధాకృష్ణ ఆసుపత్రిని ఆదివారం మంత్రి అప్పలరాజు ప్రారంభించారు. ప్రథమంగా మాజీ జెడ్పీటీసీ వడిశ హరిప్రసాద్‌కి వైద్య పరీక్షలు నిర్వహించారు. గతంలో ఇదే ఆసుపత్రిలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు సేవ్ ఆసుపత్రి పెట్టి వైద్య సేవలను అందించి సక్సెస్ ఫుల్ వైద్యునిగా పేరు పొందానని జ్ఞాపకాలను సహచరులతో మంత్రి పంచుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, మున్సిపల్ చైర్పమన్ బల్ల.గిరిబాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దబ్బీరు.భవాని శంకర్, వైస్ చైర్ పర్సన్ మీసాల.సురేష్ బాబు, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు బెల్లాల శ్రీనివాసరావు, పట్టణ వైసిపి అధ్యక్షుడు సనపల.సింహాచలం, పట్టణ వైసీపీ యువజన అధ్యక్షుడు పోతనపల్లి హరిప్రసాద్, కౌన్సులర్లు వప్పల.ప్రసాద్, కో-అప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్ కుమార్,డిప్యూటీ డీ.ఎం.హెచ్.ఓ లీలారాణి, ప్రముఖ వైద్యులు డాక్టర్ మల్లేశ్వరరావు, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ రాజ్ కుమార్,డాక్టర్ నటరాజ్, డాక్టర్ జీవితేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్.టి.సి ఔట్‌సోర్సింగ్ డ్రైవర్‌పై దాడి

పోలీసులు సివిల్ దుస్తుల్లో వచ్చి దాడి చేశారని బాధితుడు ఆరోపణ

విశాలాంధ్ర-మందస: మందస మండలం కళింగదళ్ వద్ద ఆర్టీసీ లో అవుట్ సోర్సింగ్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న దేవరాజు పై దాడి జరిగింది. ఆదివారం తన ద్విచక్ర వాహనంపై తన స్వగ్రామమైన గౌడ గురంటి నుండి పలాస కు విధులు నిర్వహించేందుకు వెళ్తున్న క్రమంలో ఈ దాడి జరిగినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా సివిల్ డ్రెస్ లో ఉన్న ఐదుగురు పోలీసులు కళింగదళ్ జంక్షన్ వద్ద కర్రలతో మూకుమ్మడిగా తనపై దాడికి పాల్పడి విచక్షణారహితంగా గాయపరిచారని బాధితుడు దేవరాజు ఆరోపించారు.తనకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ ఆవరణలో బైఠాయించి నిరసన వ్యక్తపరిచాడు. గాయాల పాలైన వ్యక్తిని వైద్యం నిమిత్తం హరిపురం సి హెచ్ సి కు తరలించారు.

బాధితుడిని పరామర్శించిన గౌతు... గాయాల పాలైన డ్రైవర్ దేవరాజు ను హరిపురం సిహెచ్ సి లో పలాస నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గౌతు.శిరీష పరామర్శించారు. వైయస్సార్సీపి నేతల ప్రోద్భలంతోనే పోలీసులు దాడి చేశారని ఆమె ఆరోపించారు. వైయస్ఆర్సీపీ ని వీడి టిడిపిలోకి చేరిన వారందరి పైన బుడార్సింగి వైసిపి నాయకుడు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖకు కోరారు.

వృద్ధాశ్రమానికి రూ.20వేలు వితరణ

విశాలాంధ్ర-హిరమండలం: మండలకేంద్రమైన హిర మండలం 2 సచివాలయం ప్రక్కన గల . ప్రేమ సాయి వృద్ధాశ్రమానికి 20వేల రూపాయలను ఆదివారం శ్రీకాకుళంలోని బలగ వాస్తవ్యులు నీటిపారుదల శాఖఉద్యోగం లో పదవి విరమణ పొందిన డిఈ వై సుధాకర్, పద్మావతి లు ఆశ్రమ కోఆర్డినేటర్ ఎస్ సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమం సేవలు చాలా అద్భుతంగా ఉన్నాయని ఆశ్రమంలో ఉన్న మందిరముల వలన మానసిక ప్రశాంతత కలుగుతుందని, తమ వంతుగా ఆర్ ఓ ప్లాంట్ మరమ్మత్తుల నిమిత్తము ఈ 20 వేల రూపాయలు లను వినియోగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం మల్లేశ్వరరావు మాస్టారు, శార్వాణి ఆశ్రమ కమిటీ సభ్యులు బి సురేష్ (చంటి మాస్టారు), మేనేజర్ కే జయరాం ఆశవాసులు కె నరసింహమూర్తి, తదితరులు ఉన్నారు.

2050 లీటర్ల బెల్లపు ఊటలు ధ్వంసం

పోలీసు, ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది దాడులు

విశాలాంధ్ర -మెళియాపుట్టి: రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మండలంలో ఆదివారం నాడు టెక్కలి ఎన్ఫోర్స్మెంట్ అధికారులు నాటుసారా ఊటలు పై దాడులు చేపట్టాగా మరోవైపు స్థానిక పోలీసు యంత్రాంగం మరోవైపు దాడులు నిర్వహించింది. అందులో భాగంగా ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది మండలంలో ముకుందపురం పంచాయతీ పరిధిలో గల సవర ముకుందపురం గ్రామ సమీపంలో దాడులు నిర్వహించి సుమారు 14 వందల లీటర్ల బెల్లపు ఊటలను ధ్వంసం చేశారు. అలాగే సుమారు 30 లీటర్ల నాటుసారాను సీజ్ చేయగా స్థానిక ఎస్ఐ రాజేష్ రింపి, మూలరింపి గ్రామ సమీపాల్లో దాడులు నిర్వహించి సుమారు 650 లీటర్ల బెల్లపు ఊటలను ధ్వంసం చేయగా సుమారు 50 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తుంది. అనంతరం డివిజనల్ టాస్క్ ఫోర్స్ సీఐ రామచంద్ర కుమార్, పాతపట్నం సీఐ నల్లి సాయి మాట్లాడుతూ నాటుసారా తయారీ, విక్రయాలు నిషేదమని చేసిన వారి పై చర్యలు తప్పవన్నారు. ఎన్నికల జరగనున్న నేపథ్యంలో నాటుసారా విక్రయాలు జరిగితే తమకు సమాచారం అందివ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దాడుల నిర్వహించిన వారిలో ఓవైపు టెక్కలి, పలాస ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది మరోవైపు స్థానిక పాతపట్నం సీఐ నల్లి సాయి, మెళియాపుట్టి ఎస్ఐ రాజేష్, పాతపట్నం ఎస్ఐ యాసీన్ తదితర సిబ్బంది ఉన్నారు.

కలమటకు టీడీపీ హైకమాండ్ పిలుపు

ప్రత్యేక బస్‌లో హైదరాబాద్ ప్రయాణం

విశాలాంధ్ర-కొత్తూరు : టిడిపి టికెట్ దక్కని మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ .కు ఆ పార్టీ హై కమెండ్ నుండి పిలుపు వచ్చింది. తనను నమ్మించి పార్టీ ముఖ్యంగా జిల్లా పార్టీ పెద్దలు మోసం చేశారని ఆరోపిస్తూ ప్రజల మధ్యకు వెళ్లి అరోపనాస్త్రాలు సందించిన కలమట ను టీడీపీ కేంద్ర కార్యాలయం వర్గాల నుండి శనివారం సాయంత్రం ఫోన్ ద్వారా సమాచారం వచ్చింది దీంతో తన అనుచర ముఖ్య నాయకులతో చర్చించారు. అధినాయకుడు నుంచి పిలుపు వచ్చేటప్పుడు కలవడమే మంచిది అని భావించి ఆదివారం మధ్యాహ్నం ఇక్కడ నుండి ఒక ప్రత్యేక బస్ లో నియోజిక వర్గం ఐదు మండలాలు నుండి. పార్టీకి చెందిన ముప్పైమంది ముఖ్య నాయుకులు తో హైదరాబాద్ కలమట వెంకట రమణ వెళ్ళారు పిలుపు వచ్చింది తమ నేతకు పార్టీ అధినేత చంద్రబాబు సరైన హామీ ఇస్తారని కలమట వర్గీయులు చర్చించు కుంటున్నారు.

ఫస్ట్ ఓట్‌ఫర్ సీబీఎన్ కార్యక్రమం

విశాలాంధ్ర - జలుమూరు/సారవకోట: పార్టీ కార్యాలయంలో ఫస్ట్ ఓట్‌ఫర్ సీబీఎన్ అనే కార్యక్రమంలో భాగంగా జలుమూరు, సారవకోట మండల 18 సంవత్సరాలు నిండి 24 సంవత్సరాలు వయస్సు గల మొదటి ఓటు హక్కు పొందిన యువతి, యువకులు సమావేశం నిర్వహించి రాష్టంలో గల పరిస్థితులు, మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు యొక్క రాజకీయ అనుభవం మరియు టీడీపీ పార్టీ చేసిన అభివృద్ధి -సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ ప్రస్తుత వైసీపీ జగన్ రెడ్డి చేస్తున్న అరాచక పాలనను పార్లమెంట్ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు, శాసన సభ అభ్యర్థి బగ్గు రమణమూర్తి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిటీ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్, యువ నాయకులు, బగ్గు సునీల్, సోషల్ మీడియా కన్వినర్ బగ్గు అర్చన, మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, వెలమల రాజేంద్ర నాయుడు, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బలగ ప్రహర్ష, సీనియర్ నాయకులు సాదు చిన్నికృష్ణం నాయుడు, ముకల్ల చిన్నయ్య మాస్టారు, ఐటీడీపి కన్వినర్ సురవరపు తిరుపతి రావు, దుంగ స్వామి బాబు ముఖ్య నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

రోబారి కేసు ఛేదించిన శ్రీకాకుళం టౌన్ పోలీసులు

- దోపిడీకి పాల్పడిన ఇద్దరు వ్యక్తులు అరెస్టు
- శ్రీకాకుళం టౌన్ డిఎస్పీ వై.శృతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: శ్రీకాకుళం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో మార్చి 2వ తేదీన నమోదు కాబడిన రోబారి కేసు వివరాలను శ్రీకాకుళం డీఎస్పీ వై.శృతి ఆదివారం ఉదయం నిర్వహించిన పత్రికా సమావేశంలో వెల్లడించారు. శ్రీకాకుళం ఒకటవ పట్టణ పరిధిలో గల బొంతవారి వీధిలో నివాసం ఉంటున్న ఫిర్యాది బమిడిపాటి జగదాంబ తన కుమారుడు శ్రీనివాస్ డ్యూటీకి వెళ్ళిన తరువాత, తను ఒక్కరే ఇంట్లో ఒంటరిగా వున్నప్పుడు సుమారు ఉదయం 11.15గంటల సమయంలో ఎవరో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు తమ ఇంట్లోకి ప్రవేశించి తన నోటిలో తమ ఇంట్లో వున్నా బట్టలు కుక్కి, అరిస్తే తనను చంపుతామని కత్తితో బెదిరించి, తన ఒంటిపై వున్న బంగారు గాజులు-16,బంగారు గొలుసులు- 3 మొదలగునవి మొత్తంగా 25 తులముల బంగారు నగలు వారు తీసుకువచ్చి తెల్లని గుడ్డ సంచిలో వేసుకొని దొంగిలించుకు పోయారని ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన ఒకటో పట్టణ పోలీసులు దర్యాప్తు నిర్వహించారు.

అనంతరం కేసు దర్యాప్తులో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ సన్యాసి నాయుడు, ఒకటో పట్టణ ఎస్ఐ వారి బృందాలు గాలించి సాంకేతిక సమాచారం ఆధారంగా త్వరితగతిన దర్యాప్తు జరపగా ఖమ్మం జిల్లా, భద్రాచలం గ్రామానికి చెందిన చల్లా జంపన్న మరియు ఏఎస్ఆర్ జిల్లా, ఎటిపాక మండలం, సీతారాంపురం గ్రామస్తుడైన పి సాంభశివరావు అను ఇరువురు జూదం మరియు ఇతర చెడు వ్యసనాలకు బానిసై, అప్పులు పాలై, తదుపరి అప్పుల వారి భాదలు పడలేక దొంగతనం చేసి సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో జ్యోతిష్యుడు మీరు శ్రీకాకుళం అరసవల్లి సూర్యనారాయణ స్వామి దర్శనం చేసుకున్నట్టు అయితే సమస్యలు పరిష్కారంఅవుతాయని తెలియజేయడంతో అరసవల్లి దర్శనంకు వచ్చిన వీరు భాదితురాలు, ఆదే ఆటోలో ఎక్కువ నగలు ధరించి ఉండుట గమనించి, ఆమె నగలను ఎలా అయిన కాజేయాలని దురుద్దేశ్యంతో ఆమె కుమారుడుతో ఒంటరిగా ఉంటుందని తెలుసుకొని, బాదితరాలు వద్దకు పెళ్లి కార్డును శివ కోవెల పూజారి పంపించినారని చెప్పి ఇంట్లోకి ప్రవేశించి ఈ నేరం చేసినట్లు దర్యాప్తులో తేలింది అని డిఎస్పీ తెలిపారు. ఈ కేసు ఛేదనలో చాకచక్యంతో ప్రతిభ కనబరిచి పోలిసు సిబ్బందికి డిఎస్పీ వై శృతి నగదు పురస్కారాన్ని అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.

అనాధలకు అన్న వస్త్రదానాలు

విశాలాంధ్ర-సోంపేట : సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో గల వానప్రస్థాశ్రమంలో ఉన్న వృద్ధులు, అభాగ్యులకు కవిటి మండలం వరక గ్రామానికి చెందిన కురమాన అప్పారావు కుటుంబీకులు ఆదివారం అన్నదానంతో పాటు వస్త్రదానం చేపట్టారు. అప్పారావు జ్ఞాపకార్థం వృద్ధులకు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల ఫౌండేషన్ నిర్వాహకులు గుల్ల మోహనరావు, రమేష్ సోదరులు కృతజ్ఞతలు తెలిపారు.

మీ ఓటుతో నన్ను గెలిపించండి

- శ్రీకాకుళాన్ని అభివద్ధిలో నెం 1 నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా
- నాకు లక్ష్మీదేవి, అప్పలసూర్యనారాయణలు తల్లిదండ్రులతో సమానం
- వైసీపీ నాయకుల దుష్ప్రచారాలను నమ్మొద్దు
- టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి గొండు శంకర్
- నియోజకవర్గం అభివద్ధి బాట పట్టాలంటే శంకరన్న నాయకత్వం అవసరం
- జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్

విశాలాంధ్ర-అరసవల్లి: నియోజకవర్గంలోని ప్రజలు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తల ఆశీస్సులతో తనకు శ్రీకాకుళం నియోజకవర్గ కూటమి అసెంబ్లీ అభ్యర్థిగా అవకాశం లభించిందని, ఇదే ఆదరణ, ఆప్యాయతతో మీరు ఓటు వేసి గెలిపించాలని, తాను గెలిచిన తరువాత శ్రీకాకుళాన్ని అభివద్ధిలో నెం 1 నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి గొండు శంకర్ అన్నారు. నగరంలోని ఏడురోడ్ల కూడలిలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జనసేన పార్టీ ఆత్మీయ సమావేశంలో కూటమి అభ్యర్థి గొండు శంకర్ పాల్గొని మాట్లాడారు. రోజురోజుకూ నియోజకవర్గంలోని ప్రజల నుంచి తనకు వస్తున్న మద్దతు చూసి వైసీపీ నాయకులు భయపడుతున్నారని, అందుకే కూటమి నాయకుల, కార్యకర్తల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తోందని అన్నారు. అదే విధంగా తనకు మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, అప్పలసూర్యనారాయణలు తల్లిదండ్రులతో సమానమని వారి ఆశీస్సులు తనకు ఎప్పటికీ ఉంటుందని ఆశిస్తున్నానని స్పష్టం చేశారు. వలస నాయకుల పాలనలో శ్రీకాకుళం పూర్తిగా వెనుకబడి పోయిందని రహదారులు, తాగునీరు, సాగునీరు వంటి కనీస మౌళిక సదుపాయాలకు నోచుకోలేక పోయిందని చెప్పారు. శ్రీకాకుళం- ఆమదాలవలస రోడ్డంతా గోతుల మయంగా మారిందని, ప్రతీరోజూ ప్రజలు ఈ రోడ్డులో ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్టేడియం నిర్మాణానికి నోచుకోక క్రీడాకారుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందన్నారు. అహంకార పూరిత రాజకీయాలను కూకటివేళ్లతో పెకిలించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యమైందని పేర్కొన్నారు. జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్‌కళ్యాణ్ సుసంకల్పంతో కూటమి ఏర్పడిందని, ఆయన నిర్ణయమే జనసైనికులకు శిరోధార్యమని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైతే ప్రజలకు మంచి జరుగుతుందని ఆశిస్తున్నారని అందుకే వారు కూటమిని స్వాగతిస్తున్నారని వివరించారు. ప్రజలను మభ్యపెట్టేందుకు వైసీపీ నాయకులు మరలా తమను గెలిపించాలని అవినీతి సొమ్ములు పట్టుకొని ప్రలోభాలకు గురి చేస్తారని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. నియోజకవర్గం అభివద్ధి బాటలో నడవాలంటే, ప్రజలకు కనీస మౌళిక వసతులు అందాలంటే గొండు శంకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, జనసేన నియోజకవర్గ నాయకులు చల్లా వెంకటేశ్వరరావు, కోరాడ సర్వేశ్వరరావు, నాయకులు కోరాడ హరగోపాల్, కోరాడ రమేష్, అంబటి లక్ష్మీరాజ్యం, మైలపల్లి నర్సింగరావు, గణగళ్ల మూర్తి, పాండ్రంకి రమేష్ నాయుడు, దొండపాటి నవీన్, మూర్తి, మాధవి, బుర్రి మధు తదితరులు పాల్గొన్నారు.

వైసిపిని పాలనను సాగనంపాలి : ఎమ్మెల్యే సతీమణి నీలోత్పల

విశాలాంధ్ర -కవిటి : రాష్ట్రం గాడిలో పడాలంటే త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెదేపాకు ఓటు వేసి వైయస్సార్సీపీని పాలనను సాగనంపాలని ఎమ్మెల్యే సతీమణి నీలోత్పల అన్నారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని బెలగాం, జాడపూడి ఆర్ఎస్ గ్రామాలలో బాబు సూరిటి-భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలపై ప్రచార కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశారు.రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా బెందాలం అశోకు ను శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ సభ్యులుగా కింజారపు రామ్మోహన్ నాయుడు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి వెళ్లి కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

సిఎం జగన్ గెలుపు కోసమే రాజీనామా

విశాలాంధ్ర-పలాస : మండలం బొడ్డపాడు పంచాయతీలో పని చేస్తున్న వాలంటీర్లు ఆదివారం మూకుమ్మడిగా తమ వాలంటీర్లు ఉద్యోగాలకు రాజీనామా చేశారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వాలంటీర్లు పాల్గొనవద్దని చెప్పడంతో తమకు బాధ కలిగించిందన్నారు. అందుకే నేరుగా ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డిని మళ్లీ గెలిపించుకునేందుకు తమ వాలంటీర్ల ఉద్యోగాలకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం పలాస ఎంపిడివో మెట్ట వైకుంఠరావుకు రాజీనామా పత్రాలను అందజేస్తామని చెప్పారు. బొడ్డపాడు వాలంటీర్లు పత్రి విజయకుమార్, బత్తిని ఆశవర్మ, వంకల హేమలత, దున్న పవిత్ర, జద్దే అనూష్, మద్దిల అరుణ, వంకల జానీ, బైనపల్లి సుహాసిని, బైనపల్లి ప్రణయ్, రెయ్యి రేష్మ, యారుమకు రేవతి, సార లతితలు ఉన్నారు.

వాలంటీర్ల అంశమై ఈసీ ఆలోచన చేయాలి

స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏర్పాటు చేసేన వాలంటరీ వ్యవస్థపై ఎన్నికల కమిషన్ తీసు కునే నిర్ణయాన్ని పునరాలోచన చేయాలని శాసన సభాపతి తమ్మినేని సీతారాం కోరారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ వాలం టీర్లు సర్వీస్ మోటో తో పనిచేస్తున్నారని అ టువంటి వారి సేవలు ప్రభుత్వానికి ఉపయో గ పడుతున్నాయని అటువంటి వారిపై చర్య లు తీసుకోవడం వలన ఒకసారిగా సేవలకు సంక్షోభం ఏర్పడుతుందని గుర్తు చేశారు. దీని పై ఎన్నికల కమిషన్ పునర్ ఆలోచన చేయా లని కోరారు. ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజ లకు అందించడమే వాలంటీర్ల లక్ష్యమని అన్నారు. సంస్థను ఏర్పాటు చేసి 15 రోజుల నాటికి వాలంటీర్ల పై ఫిర్యాదు చేయటం అటువంటి సంస్థలకు తగదన్నారు. ఫిర్యాదు చేసే నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఆయన సమ యంలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలు చేస్తూ దోషిగా చేతులు కట్టుకొని నిలబడే వ్యక్తి అని ఆరోపించారు. ఇటువంటి వాటిని కమీషన్ ఎందుకు పరిశీలన లోకి తీసుకోలేదని అన్నా రు. ప్రజలకు సేవ చేస్తుంటే చూసి ఓర్వలేక కోర్టుల ద్వారా అడ్డుకోవడం ఎంతవరకు సమంజ సమన్నారు. వారి కుటుంబాల ఆవేదన పరిగణలోకి తీసుకోవాలని కోరారు. వాలంటీర్లు వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కొంతమంది కుట్రలు పొందుతున్నారని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో తగదని అన్నారు. వ్యక్తులపై విషయం చిమ్మే విధానాలు విడ నాడాలని సేవా పరులైన వాలంటీర్ల అంశమై పునర్ ఆలోచన చేయాలని కోరారు. ఎలక్షన్ కమిషన్ వాలంటీర్లను ఎన్నికల విధులు నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయటం ప్రభుత్వం ఏర్పాటు చేసే వ్యవస్థను అడ్డుకో వడమే అన్నారు. దీంతో కుట్రలు చేసే వారు ఎవరో మేలు చేసే వారు ఎవరో ప్రజలకు అర్థమైందని రానున్న ఎన్నికల్లో ఆ ప్రభావం ఉంటుందని తెలిపారు.

నవోదయకు ఎంపికైన కంచిలి విద్యార్థులు

విశాలాంధ్ర-సోంపేట: ఆదివారం విడుదలైన నవోదయ పరీక్ష ఫలితాల్లో నర్తు రామ్ రన్వీర్, కంబాల మహిత్‌రెడ్డి, ఇంటెనుక కౌశిక్‌లు చక్కని ప్రతిభ సాధించి నవోదకు ఎంపికయ్యారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన నల్లాన రవిని ఎంఈఓ సప్పటి శివరాంప్రసాద్, చిట్టిబాబు, పాఠశాల హెచ్ఎం రెల్ల కామరాజు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ వంకల దుర్యోధన, పాఠశాల సిబ్బంది జ.భగవతిరావు, ఢిల్లేశ్వరరావు, బాసంతి, శంకరరావు, నాగరత్నం, డి.భాగ్యంలు అభినందనలు తెలిపారు.

పట్టించుకోని గెయిల్ ఇండియా

- రహదారి మధ్యలో ఏర్పడిన రంధ్రంతో
- పొలాలలోకి దూసుకుపోయిన కారు
- పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి... సంతబొ మ్మాళి - బోరుభద్ర రహదారిమధ్యలోపెద్ద గొయ్యి ఏర్పడి వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా గెయిల్ ఇండియా సిబ్బందికి తమకేమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. సంతబొమ్మాళి పాలేశ్వరస్వామి ఆలయం సమీపంలో ప్రధాన రహదారి పై పెద్దగొయ్యి పడింది. దీనితో ఈ రహదారి వెంబడి వెళ్లే వాహనాలకు ప్రమాదం పొంచి ఉంది. శనివారం రాత్రి బోరుభద్ర నుంచి వస్తున్న ఒక కారు ఈ గొయ్యిని తప్పించ బోయి పోలలోకి దూసుకు పోయింది. నిత్యం ఈ రహదారి వెంబడి బస్సులు, లారీలు, ఆటోలు తిరుగుతుంటాయి. ఎవరైనా ఆదమరచి వాహనాలు నడివితే గోతిలో పడాల్సిందే. ఇటీవల గెయిల్ ఇండియా కంపెనీ యాజమాన్యం గ్యాస్ పైప్ లైన్ కోసం కాలువలు తవ్వి వేశారు. ఈ పైప్ లైన్ కోసం ప్రధాన రహదారులు రోడ్లు తవ్వకుండ అండర్ గ్రౌండ్ డ్రిల్లింగ్ జరిపి పైప్ లు చేశారు. అయితే ఈ అండర్ గ్రౌండ్ లో తవ్విన చోట రహదారి కుంగి పోయి పెద్ద గొయ్యి ఏర్పడింది. ప్రస్తుతం దీనిపై చెట్టు కొమ్మలు వేసి ప్రమాదం జరగకుండా కొంతమంది యువకులు తాత్కాలిక చర్యలు చేపట్టారు. ఇంతకు ముందు ఇక్కడ రహదారి కుంగిపోయి రంధ్రం పడితే రహదారులు భవనాలు శాఖ అధికారులు చూచన ల మేరకు గయిల్అ ఇండియా కంపెనీ యాజమాన్యం కాంక్రెట్ తో పూడ్చి వేశారు. మళ్ళీ దానిపక్కనే రోడ్డు మధ్యలో రంధ్రం పడింది. ఇది జరిగి నెల రోజులు అవుతున్న, పట్టించు కొనే నాథుడే కరువయ్యాడని విమర్శలు వినిపిస్తున్నాయి. నిత్యము భారీ వాహనాలు తో నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి పై ప్రమాదం జరగకుండా ఏర్పడిన గుంతను పూడ్చివేసి చర్యలు చేపట్టాలని వాహన చోదకులు, స్థానికులు కోరుతున్నారు.

రాష్ట్రాని రాతియుగం నుంచి స్వర్ణయుగం వైపు నడిపే నాయకుడు చంద్రబాబు : ఎమ్మెల్యే అశోక్

విశాలాంధ్ర-కవిటి: రాష్ట్రాని రాతియుగం నుంచి స్వర్ణ యుగం వైపు నడిపించే సత్తా ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడని ఇచ్ఛాపురం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ బెందాలం అశోక్ అన్నారు.ఈ మేరకు ఆదివారం రామయ్య పుట్టుగ ఎమ్మెల్యే అశోక్ క్యాంప్ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను రాతియుగం నుంచి స్వర్ణయుగం వైపు నడిపించే డ్రైవర్ ని తానని చంద్రబాబు చెప్పారని అన్నారు. శ్రీకాళహస్తి లో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు నాయుడు తనను తాను డ్రైవర్ గా అభివర్ణించారని తెలిపారు.అనుభవం,బాధ్యత ఉన్న నేతగా మన కోసం చంద్రబాబు నాయుడు చేసే పోరాటంలో ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు.చంద్రబాబు డ్రైవర్ అయ్యి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు.జగన్ అసమర్థ,అవినీతి పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయిందని అసహనం వ్యక్తం చేశారు.అన్ని రాష్ట్రాలు జట్ స్పీడ్ తో దూసుకుపోతుంటే మన రాష్ట్రం వెనుక బడిపోయిందని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి రివర్స్ పాలనతో ప్రజలు జీవితాలు రివర్స్ అయ్యాయని తెలిపారు.మన అందరి కోసం దార్శనికుడు చంద్రబాబు నాయుడని ఆన్నారు. ప్రజలందరి కోసం నిలబడే నాయకుడు చంద్రబాబు నాయుడని తెలిపారు.ప్రజలను ముందుకు తీసుకు వెళ్లే బాధ్యత చంద్రబాబు నాయుడు తీసుకుంటారని అన్నారు.యువత భవితకు బాబు హామీ ఇస్తున్నారని యువత భవిత మన చంద్రబాబు బాధ్యత అని తెలిపారు. యువత చంద్రబాబు నాయుడు తో కలిసి రావాలని భవిష్యత్ ప్రయాణాన్ని తెలుగుదేశం పార్టీ చూసుకుంటుందని మన సులభమైన, సౌకర్యవంతమైన ప్రయాణానికి చంద్రబాబు డ్రైవర్ అని తెలియజేశారు.మహిళలు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణమే కాదు.మీ జీవన ప్రయాణం లోను మీ చంద్రన్నే మీకు డ్రైవర్ అని తెలిపారు.ప్రజలను భద్రంగా,క్షేమంగా,సాధికారత వైపు శర వేగంగా తీసుకుపోయే బాధ్యత చంద్రబాబు నాయుడు దేననీ అన్నారు.రాష్ట్ర ప్రజలకు హామీ ఇస్తున్నా రాష్ట్ర భవిష్యత్ ప్రయాణానికి అనుభవం ఉన్న డ్రైవర్ గా మారి అభివృద్ధి వైపు మిమ్మల్ని తీసుకువెళతారని మాట ఇస్తున్నానని చంద్రబాబు హామీ ఇచ్చారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు బెందాలం రమేష్, సిపాన వెంకట రమణ,సంతోష్ పట్నాయక్, మణిచంద్రప్రకాష్, బెందాలం తిరుమలరావు, తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంఘ బలోపేతం అందరి బాధ్యత

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : చాత్తాద శ్రీవైష్ణవ సంఘం ద్వారా అవసరమైన వారికి తగిన సహాయం దక్కుతుందని చాత్తాద శ్రీ వైష్ణవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవపట్నం హరినారాయణ అన్నారు. ఆదివారం మండలంలో టి.బరంపురం గ్రామంలో సంఘం సమావేశాన్ని నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పి పెద్దబాబు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా చాత్తాద శ్రీ వైష్ణవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవపట్నం హరి నారాయణ మాట్లాడుతూ చాత్తాద శ్రీ వైష్ణవ కుటుంబాలు అన్నింటినీ ఐక్యం చేసి, సంఘం వృద్ధి చెందేలా కృషి చేయడం జరుగుతుందని, అందుకు ప్రతీ ఒక్కరు బాధ్యత వహించాలని అన్నారు. . ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్లు శ్యామ్, శ్రీరంగం వరప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, కార్యదర్శి శివకృష్ణ, కన్వీనర్లు ఉదయ్, అనంతస్వామి, చిరంజీవి, ఈసీ మెంబర్లు గణపతి, బాబి, చలపతి,ఉమాపతి, కూర్మారావు, జయమ్మ, జయమ్మలతో పాటు చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం సభ్యులు పాల్గొన్నారు

వేమన పద్యాలపై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-సోంపేట : బారువ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం 6 నుంచి 10 తరగతి విద్యార్థిని, విద్యార్థులకు వేమనపద్యాలు అనే అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 50 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమ బహుమతి జి.రేణుక, ద్వితీయ బహుమతి డి.నిరంజన్, తృతీయ బహుమతి టి.శృతి గెలుపొందారు. వీరికి పి.భాస్కర్ బాదిత్య, కె.శివాజీ, టి.జగన్నాయకులు, కె.వెంకట రావు, జి.సుధాకర్, జి.రఘుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠకుల కమిటీ సభ్యులు పి.మోహన్, జి.సుధాకర్, పి.శిరీష, కె.సంతు తదితరులు పాల్గొన్నారు.

అవ్వ..తాత.. ఉసురు బాబుకు తగులుతుంది

వాలంటీర్ లపై అంత కక్ష ఎందుకు..?
చంద్రబాబు ముఠాను తరిమికొట్టాలి
మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస: పింఛన్ లపైనే ఆధారపడి బ్రతుకుతున్న అవ్వతాతల ఉసురు చంద్రబాబుకు తగులుతుందని, వాలంటీర్ లపై అంత కక్ష ఎందుకని, చంద్రబాబు ముఠాకు తరిమికొట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని రాష్ట్ర మంత్రి డాక్టర్ సీధిరి అప్పలరాజు అన్నారు. ఆదివారం మంత్రి కార్యాలయం ప్రగతిభవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్ లు, సచివాలాయాలు ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతుంటే మాజీ ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్ ద్వారా వారిపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఒక రాజ్యాంగ వ్యవస్థలో ఉన్న వ్యక్తి మాజీ సిఎం చంద్రబాబు కోసం వాలంటీర్ లపై న్యాయస్థానం ను ఆశ్రయించడం ఎంత వరకు సమంజసమన్నారు. పదవీవిరమణ చేసిన తరువాత నిమ్మగడ్డ ఒక సంస్థను పెట్టుకొని చంద్రబాబు కోసం పనిచేస్తుంటే వారికి కొంత మంది మద్దతు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబుకు,నిమ్మగడ్డకు సిగ్గలేక ఇలాంటి కేసులు వేస్తున్నారన్నారు. నిమ్మగడ్డ హయాంలో 33 శాతం ఉన్న రిజర్వేషన్ ను 29శాతానికి తగ్గించడం జరిగిందన్నారు. ఇంగ్లీష్ మీడియం చదువులు పెడితే పేదలు పేదలుగానే ఉండాలని దానిపై కూడా కేసులు వేశారన్నారు . 14 ఏళ్ల పాలనలో పేదలకు సెంటు భూమి ఇవ్వని చంద్రబాబు, జగన్ 33లక్షల ఇళ్లపట్టాలు ఇస్తే దానిపై కూడా కోర్టుకు వెళ్లారన్నారు. సచివాలయవ్యవస్థను దేశంలో ఆదర్శంగా తీసుకుంటే దానిపై కూడా కోర్టుకు వెళ్లారని అన్నారు. దమ్ముంటే ఆ వ్యవస్థను చంద్రబాబు రద్దు చేయగలరా అని ప్రశ్నించారు.విశాఖ ను పరిపాలన రాజధానిగా చేస్తానంటే అమరావతిలో తన సామాజిక వర్గం సామ్రాజ్యంలోనే రాజధాని ఉండాలని.చంద్రబాబు పాకులాడు తున్నారన్నారు. ఇంతటి దుర్మార్గపు నాయకుడు ని ప్రజలు నిలదీయాలన్నారు. చంద్రబాబు వ్యవస్థలను అడ్డం పెట్టుకొని ప్రజలకు జరగాల్సిన మంచిని దూరం చేస్తున్నారని ఆరోపించారు. సచివాలయం, వాలెంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతీ గడపకు పథకాల అందుతుంటే తట్టుకోలేక పోతున్నారని, కోవిడ్ సమయంలో వాలెంటీర్ లు చేసిన సేవలు అమోఘమని, పార్టీల కు అతీతంగా పనిచేశారని, కోవిడ్ సమయంలో చంద్ర బాబు, నిమ్మగడ్డ ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించారు. చంద్రబాబు పాలనలో అవ్వతాతలు కిలోమీటర్లు పొడవునా నడిచి వెళ్లి, జన్మభూమి కమిటీల ఎదుట మోకాళ్లపై నిలిచి ఉండేవారన్నారు. 14 ఏళ్ల కాలంలో ఒక్క మెడికల్ కాలేజి కూడా కట్టలేకపోవడం దౌర్భాగ్యమని ఎద్దేవా చేశారు. నెలరోజులలో టిడిపి శాశ్వతంగా దూరం అయిపోతుందని, చంద్రబాబు, అండ్ ముఠాను రాష్ట్రం నుంచి తరమికొట్టి వారి పీడను రాష్ట్ర ప్రజలు వదిలించుకోవాలని కోరారు.

రానున్నది టీడీపీ ప్రభుత్వం

ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-మందస : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ పార్టీ అధిక మెజార్టీతో గెలిపి టీడీపీ ప్రభుత్వం ఏర్పడుతుందని మండల టీడీపీ నాయకులు అన్నారు. ఆదివారం మండలంలో గొల్లలపాలెంలో గ్రామంలో ఇంటింటికి టీడీపీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే లొహరిబంద గ్రామానికి చెందిన 30 కుటుంబాలు పలాస టీడీపీ అభ్యర్థి శిరీషా సమక్షంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో దాసరి తాతారావు, అందాల రామారావు, నర్తు జానికిరావు, నర్తు అప్పారావు, నర్తు వాసు, మామిడి సింహాద్రి, నర్తు భీమారావులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: మండలంలో మెట్టూరు ఎంపిటిసి కె.సురేఖతో పాటు రాజేశ్వరి, సుజాత, రేణుక, ధనలక్ష్మి, శ్రీదేవి, త్రినాదమ్మ, సావిత్రి, చిరంజీవి, నిఖిల్, బోగిరాజులు మాజీ మంత్రి శివాజీ సమక్షంలో టీడీపీలో చేరారు.

జైభారత్ జస్ట్ ఓట్ ఆంధ్రదేశ్ క్యాంపెయిన్ కమిటీ సమావేశం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి, ప్రజాస్వామాన్ని నిలబెట్టండి, ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని తిప్పికొట్టాలంటూ పేర్కొన్నారు. జిల్లా కేంద్రం ఏడు రోడ్ల జంక్షన్‌గల ప్రెస్ క్లబ్‌లో, గరిమెళ్ల సత్యనారాయణ భవన్ లో నిర్వహించిన జైభారత్ జస్ట్ ఓట్ ఆంధ్రదేశ్ క్యాంపెయిన్ కమీటీ పత్రిక సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జైభారత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఖదిజ్ఞాసి జి. వి. రమణ మాట్లాడుతూ.. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో ఎన్నికలే అతి పెద్ద పండుగని ఖదిజ్ఞాసి రమణ అన్నారు. స్వేచ్ఛా స్వేచ్ఛా యుత ఎన్నికలు జరిగినప్పుడే దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగానికి ప్రతిఫలమని స్పష్టం చేశారు. ఓటుకో, మద్యానికో ఓటు హక్కును అమ్ముకోవడం వల్ల ప్రశ్నించే హక్కును కోల్పోతున్నారని పేర్కొన్నారు. జైభారత్ జస్ట్ ఓట్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి రాఘవధాస్ మాట్లాడుతూ.. నిజాయితీగా ఉన్నపుడే హక్కులు సాధించుకోగలం..ఎన్నికల్లో ప్రలోభాల పర్వమే కీలకంగా మారిందని రమణమూర్తి గుర్తు చేశారు. ఖర్చు చేయగలిగే సామర్థ్యం ఆధారంగానే పార్టీలు కూడా అభ్యర్థులకు టికెట్లు కేటాయిస్తున్నాయని, ప్రజాస్వామ్యానికి ఇది ప్రమాదమని తెలిపారు. జైభారత్ జైహెూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి త్రిమూర్తులు మాట్లాడుతూ... పారదర్శకంగా జరగాల్సిన ఎన్నికలను డబ్బు, కులాలే శాస్తున్నాయని తెలిపారు. అట్టడుగు వర్గాలకు చెందిన ఎంతోమంది మేధస్సు, నాయకత్వ లక్షణాలు, ప్రజలకు మేలు చేయాలనే ఉన్నత లక్ష్యాలు ఉన్నా.. ప్రస్తుత రోజుల్లో ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జస్ట్ ఓట్ క్యాంపెయెన్ పోస్టర్లు ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో జస్ట్ ఓట్ కమిటీ రాష్ట్ర సభ్యులుజి.వి. నాగభూషణరావు. పోన్నాల. సోమేశ్వరరావు (జస్ట్ ఓట్ కమిటీ సభ్యులు) నాగ శివ, తోట సత్యవతి, ప్రసాద్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

టీడీపీకి గెలిపిస్తే పథకాలు ఆగిపోతాయి

పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు, పలాస ఎంపిపి ప్రతినిధి సాయిక్రిష్ణ

వజ్రపుకొత్తూరులో వైసీపీ ప్రచారం

విశాలాంధ్ర-పలాస: రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఆగిపోతాయని పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు (చిట్టి), పలాస ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయిక్రిష్ణ అన్నారు. ఆదివారం మండలం బ్రాహ్మణతర్లా, పండాశాసనం గ్రామాల్లో వైసీపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలాసలో సీదిరి అప్పలరాజు, రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి గెలిపిస్తే రాష్ట్రంతో పాటు పలాస నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే పలాస నియోజకవర్గంలో 1500 కోట్లు రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. రానున్న ఎన్నికల్లో ప్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా సీదిరి అప్పలరాజును, ఎం.పి అభ్యర్థిగా పేరాడ తిలక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గొండు మోహనరావు, దంతం వైకుంఠరావు, బాడాన పుష్ప, తుంగాన రవణమ్మ, కర్ర గంగాధర్‌రావు, పొట్నూరు తారకరామారావు, గరక ధర్మారావు, జామి సంతు, కోరాడ నాగరాజు, బాడాన నాగరాజు, వద్ది హేమలత, పొందర శ్రీను, పైన శ్రీరాములు, బుర్ల శ్రీనులు పాల్గొన్నారు.

పలాసలో ప్రచారం నిర్వహిస్తున్న వైసీపీ నాయకుల

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మెట్టూరు పంచాయతీలో ఇంటింటి వైసీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ గురించి వివరించారు. రాష్ట్రాభివృద్ధి చెందాలంటే మళ్లీ వైసీపీ ప్రభుత్వం రావాలని, అందుకు ప్రతి ఓటరు ప్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసీపీ పార్టీని గెలిపించాలన్నారు. కార్య క్రమంలో రత్నాల భీమారావు, జోగి అప్పారావు, తిర్రి రాజారావు, నిరంజన్, ఎంపిటిసి తిర్రి గుణవతి, తిర్రి లక్ష్మీనారాయణ, దాసరి రమేష్‌లు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలవి ఏడుపుగొట్టు మాటలు

- ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస: అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు ఏడుపుగొట్టు మాట్లాడుతున్నాయని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి ఆముదాలవలస వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం అన్నారు. ఆదివారం ఆముదాలవలస మండలం మునగవలస పంచాయతీ పరిధిలోని మునగవలస దన్నానపేట సంత కొత్తవలస లో నిర్వహించారు ఇంటింటా తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ఈ నియోజకవర్గ పరిధిలో తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాల ప్రతులను ప్రజలకు అందించి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లోనూ పయనిస్తూ, సంక్షేమ పాలనపరంగా అన్ని వర్గాల ఆదరభి మానాలను చేరు కొందన్నారు విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం నాలుగు మూల స్తంభాలుగా పరిపాలన కొత్త పుంతలు తొక్కిందన్నారు.ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధి సంక్షేమము సమపాళ్లలో జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని పనులను వైసీపీ ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అన్నిటిని అమలు చేయడంతో పాటు, ప్రజలకు వాగ్దానాలు ఇవ్వని పనులు కూడా చేపట్టడం జరిగిందని సభాపతి వివరించారు. సంక్షేమ రాజ్య స్థాపన జగనన్నతోనే సాధ్యపడిందని, దేశంలో మరే రాష్ట్రంలోనూ అమలు జరగలేని సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో అమలు సాగుతుందన్నారు. ఇంటి ముంగిటికే పాలన తీసుకొచ్చేందుకు సచివాలయ వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి దేశంలోనే అగ్రగామిగా నిలిచామన్నారు.కులం, మతం, రాజకీ యాలతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని చెప్పారు..స్వాతంత్ర్య వచ్చిన తర్వాత ఏ నాయకుడు చేయని విధంగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధితో ముందుకు నడిపిస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్ మూర్తి జడ్పిటిసి బెండి గోవిందరావు పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు మండల సచివాలయాల కోఆర్డినేటర్ నిరంజన్ బాబు స్థానిక సర్పంచ్ ప్రతినిధి రాయి చిన్నారావు దన్నన సత్యం దన్నన రవి బాగాది యర్రం నాయుడు పాలవలస మన్మధరావు దన్నన అజయ్ తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మునగ వలసలు ప్రచారం నిర్వహిస్తున్న తమ్మినేని:

టిడిపిలో పలువురు చేరిక

విశాలాంధ్ర-పలాస: పలాస టిడిపి కార్యాలయంలో ఆదివారం మాజీ మంత్రి గౌతు శివాజీ సమక్షంలో వజ్రపుకొత్తూరు మండలం మెట్టూరు వైసిపి ఎంపీటీసీ కె.సురేఖతో పాటు రాజేశ్వరి, సుజాత,రేణుక, ధనలక్ష్మి, శ్రీదేవి, త్రినాదమ్మ, సావిత్రి, చిరంజీవి, నిఖిల్, బోగిరాజు లతో పాటు 30 మంది తన అనుచరులు టిడిపిలో చేరారు. వారికి గౌతు శివాజీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సురేఖ మాట్లాడుతూ అధికార పార్టీ ఎంపీటీసీ గా ఉన్నప్పటికీ మా ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేక పోయామన్నారు. మంత్రి డా. సీదిరి అప్పలరాజు అభివృద్ధికి సహకరించ లేదని దుయ్యబట్టారు. ఒక మహిళ నేత గా గౌతు శిరీష పడిన కష్టం చూసి ఆమె కు వెన్నుదన్నుగా నిలబడాలని, రాష్ట్రానికి చంద్రబాబు చాలా అవసరమని, ఉద్దాన రైతులకు యువతకు అన్ని రకాలుగా నాయ్యం ఒక్క శిరీషమ్మ వలనే సాధ్యం అని అందుకే వైసిపి ని వీడి టిడిపి లో చేరానని కొండప్ప సురేఖ తెలిపారు. కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ హేంబాబు చౌదరి, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మందస నుంచి..... పలాస టిడిపి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష సమక్షంలో మందస మండలం లోహరిబంద గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు టిడిపి లో చేరారు. వారికి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గౌతు శిరీష గెలిపించమే కాకుండా మా ప్రాంతం నుంచి అధిక మెజారిటీ ఇస్తామని ప్రతిజ్ఞ చేశారు. టిడిపిలో చేరిన వారిలో వి.రామారావు, వి.గణపతి,తాళ్ళ లక్ష్మణరావు, గౌరకల భాస్కరరావు, తాళ్ళ లచ్చయ్య, పందిరి నరిసింహులు, తాళ్ల జానకిరావు , అందాల హేమ రాజు, పిన్నింటి వెంకట్రావు, తలగాణ క్రిష్టా రావు, బీమా రావు, పాపారావు, క్రిష్టా రావు, కామరాజు, హేమరాజు,నర్తు క్రిష్టా రావు, కామరాజు,కూర్మారావు, లక్ష్మి నారాయణ, అప్పారావు, ఈశ్వరరావు, గౌరకల గణపతి, నేతాజీ, జగన్ ఉన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దాసరి తాతారావు, అందాల రామారావు, అందాల మోహనరావు, బద్రి కొదండరావు, జోగ జానకి రావు, రాపాక భువనేష్ ,పిన్నింటి జోగారావు, లబ్బ రుద్రయ్య, ముడిమించి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సహాయ సంచాలకులు ఐ.ధర్మారావుకి ఆత్మీయ సత్కారం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: జిల్లా చేనేత జౌలు శాఖ కార్యాలయంలో సహాయ సంచాలకులుగా పనిచేసి పదవీ విరమణ పొందిన ఐ.ధర్మారావు కి సహచర ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఆదివారం ఉదయం హెూటల్ గ్రాండ్ లో 29 సం. రాలు చేనేత మరియు జౌలు శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఐ. ధర్మారావు దంపతులకు అధికారులు, సిబ్బంది, చేనేత సంఘాల సభ్యులు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు , సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత మరియు జౌలు శాఖ రాజమహేంద్రవరం ఆర్.జె.డి ధనుంజయ్ రావు, ఆర్.జె.డి రాజారావు, కాకినాడ సహాయ సంచాలకులు పెద్దిరాజు, విజయనగరం సహాయ సంచాలకులు మురళీ, జిల్లా పౌర సంబంధాల అధికారి బాల మాన్ సింగ్, ఆఫ్కో జి.ఎమ్ సోమేశ్వర రావు, ఇతర అధికారులు సహెూద్యోగులు వారు సర్వీసులో చేసిన సేవలు గురించి తెలియజేశారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ అనేది సహజమని వారి సర్వీసులో ఉండగా చేసిన సేవలు సహ ఉద్యోగులకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. పదవీ విరమణ పొందుతున్న ఐ.ధర్మారావు మాట్లాడుతూ 1995 సం.లో హైదరాబాద్ లో విధుల్లో చేరి 2018 సంవత్సరంలో అమరావతి పదోన్నతి పై రావడం జరిగిందని, అనంతరం సహాయ సంచాలకులుగా 2022 సంవత్సరంలో పదోన్నతిపై శ్రీకాకుళంలో విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జిల్లాలో సహాయ సంచాలకులుగా విధులు నిర్వహించడం చాలా ఆనందాన్ని కలిగించిందన్నారు. మనం మంచి చేస్తే మనల్ని ఎప్పుడు గుర్తు పెట్టు కుంటారని తెలిపారు. అలాగే నేను చేసిన సర్వీస్ లో నా పై అధికారులు, సహెూద్యోగులు నావిధుల నిర్వహణకు అన్నివిధాల సహాయ సహకారాలు అందజేశారన్నారు. ఈ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో స్నేహితులు, కుటుంబ సభ్యులు చేనేత సంఘాల నాయకులు, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల అధికారులు సిబ్బంది, డిఓలు, ఎడిఓలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీడ్కోలు పలుకుతున్న దృశ్యం

ఘనంగా ప్రారంభమైన పొందూరు పైడితల్లి జాతర

విశాలాంధ్ర-పొందూరు: పొందూరు పుడమి పై వెలసియున్న జగజ్జనని లోక విక్షేతమాత,సంతతానంద ధాత్రి, కోరిన కూర్కులి తీర్చే కల్పవల్లి పొందూరు పైడితల్లి అమ్మవారి జాతర ఘనంగా ప్రారంభమైంది. ప్రతి ఏడాది పొందూరు పైడితల్లమ్మ యాత్ర మహెూత్సవాలు ప్రజలందర సౌజన్యంతో కుల మత భేద తారతమ్యం లేకుండా ఎంతో వైభవంగా జరుపుకోవటం ఇక్కడ ఆనవాయితీ అదే రీతిలో 39వ జాతర ప్రారంభోత్సవం నేటి నుండివైభవంగా ప్రారంభమైంది. వేకువ జమున నుండి భక్తులు భక్తిశ్రద్ధలతో ఉపవాచయాలతో అమ్మ తల్లిని దర్శనం చేసుకున్నారు.భక్తులు తన పిల్లలకుతలనీలాలు అర్పించారు.పల్లె పల్లె ప్రాంతాల నుండి కదిలి వచ్చిన భక్తాగ్రేశ్వరుదు అమ్మ తల్లిని స్మరించుకుంటూ ఆలయ ప్రాంగాణంలో వేప కావుళ్ళు, మురాటలతో దాసు రాళ్ల పూనకాలు మధ్య తల్లికి జేజేలు పలికారు. అమ్మవారి విగ్రహాన్ని నేటి సంధ్యా సమయంలో పురవీధుల్లో దర్శనం కల్పించారు.అమ్మవారికి ప్రీతికరమైన మంగళవారం పర్వదినమున జిల్లా నలుమూలల నుండే కాకుండా రాష్ట్రతర ప్రాంతాల నుండి కూడా భక్తులు కదలి వస్తున్నట్లు పైడితల్లి అమ్మవారి ఆలయ కమిటీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ అనకాపల్లి శివకుమార్ తెలిపారు. మంగళవారం దర్శనానికి వచ్చినటువంటి వేలాదిమంది భక్తులకుభారీ అన్నదానం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.జాతర ఉత్సవ సందర్భంగా కిలోమీటర్ దారి పొడవున భారీ విద్యుత్ అలంకరణ ఏర్పాట్లు చేశారు. మూడు రోజులుగా నిర్వహిస్తున్నటువంటి ఈ జాతరలో పౌరాణిక నాటకాలువంటి కార్యక్రమాలు నిర్వహించారు.వేసవికాలం కావడంతో జాతరకు వచ్చినటువంటి భక్తుల సౌకర్యార్థం దారి పొడుగునా మజ్జిక, పులిహోర వంటి దైవ ప్రసాదాన్ని అందిస్తున్నారు. గ్రామంలో ఉన్నటువంటి ఆధ్యాత్మిక సంఘాలు ప్రజా సంఘాలు భక్తుల సౌకర్యార్థం తాగునీటి సౌకర్యాలతో పాటు, దైవ ప్రసాదాలు అందిస్తున్నారు.

నవోదయ పరిక్ష ఫలితాల్లో గీతాంజలి స్కూల్ విద్యార్థి విజేత

విశాలాంధ్ర-జలుమూరు: జలుమూరులో గల గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో విజయ పరంపర కొనసాగుతూనే ఉంది. ఆదివారం వెలువడిన జవహర్ నవోదయ పరీక్ష ఫలితాల్లో సైలాడ మురారి హాల్‌టిక్కెట్ నెం. 1114469 విజేతగా నిలిచాడు. దీనికి పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్స్ మాట్లాడుతూ దీనికి సహకరించిన తల్లిదండ్రులకు, బోధన, భోధనేతర సిబ్బందికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

ఎంపీడీవో బాసూరు శంకరరావు పదవి విరమణ లో భారీ సన్మానం

విశాలాంధ్ర-రాజాం: ఆదివారం రాజాం మండల ఎంపీడీఓ భాసూరు శంకరరావు పదవీ విరమణ సందర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పదవీ విరమణ సన్మాన మహెూత్సవాన్ని సిబ్బంది, మండల స్థాయి అధికారులు ,పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ మరియు గ్రామ సచివాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. బాసూరి శంకరరావు చేసిన సేవలు ను కొనియాడారు. కార్యక్రమంలో ఈవో పి ఆర్ & ఆర్డి. వి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. జి. లక్ష్మణరావు ఏవో, తెర్లాం ఎంపీడీవో, నరసన్నపేట ఎంపీడీవో జి. రామకృష్ణారావు, ఏఈ పీఆర్ ప్రభాకర్ రావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జగన్ అ సిబ్బంది వివిధ శాఖ ల అధికారులు, అనదికారులు, కుటుంబ సభ్యులు ,బంధువులు పెద్ద ఎత్తున హాజరై ఘనంగా నిర్వహించారు.

బాధ్యతాయుతమైనది ఉపాధ్యాయ వృత్తి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది, బాధ్యతాయుతమైనదని, విధి నిర్వహణలో సేవలతోనే గుర్తింపు లభిస్తుందని పలువురు వక్తలు అన్నారు. అక్కుపల్లి మత్స్యకార బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహించిన ఎం. పాపారావు ఆదివారం పదవీ విరమణ సందర్భంగా పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, పలు శాఖల అధికారులు, మెడికల్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను, సేవాభావంతో విధులు నిర్వహించడాన్ని కొనియాడారు. ఎంతోమంది విద్యార్థులకు ఉన్నతంగా తీర్చిదిద్దారు అన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కు బాటలు వేసి మార్గదర్శకులుగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్నేహితులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.